# TRC-CHARCHA:96

# ఆహ్వానం

## *TELANGANA STATE FORMATION-
## THE ISSUES OF POLAVARAM (Bhadrachalam, Munagala)*

**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-పోలవరం ప్రాజెక్టు జాతీయ హోదా-భద్రాచలం, మునగాల పై పేచీ అనే అంశంపై 16.11.2013, శనివారం 5.30 ని॥లకు తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో**

**96వ చర్చా కార్యక్రమం**

తెలంగాణ ప్రజలు మూడు తరాలుగా పోరాటాలు చేస్తూ స్వయం పాలన, ఆత్మ గౌరవం, అభివృద్ధి, వనరుల పరిరక్షణ అనే అనేక నినాదాలు తెలంగాణ ఉద్యమంలో ఉన్నాయి. ముఖ్యంగా వలసపాలన వ్యతిరేకతను ప్రతిఘటిస్తూ ఈ దక్కన్ నేల పోరాటాలు చేస్తూ ఉన్నది. ఈ నేలపై ఇక్కడి ప్రజలను రెండవ తరగతి పౌరులుగా మార్చిన వలసాధిపత్యంపై పోరాటం చేస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా అడుగులేస్తున్న ఈ నేలను ఈరోజు తెలంగాణ ఇస్తాం అని చెప్తూనే 400 సం॥లకు పైగా చరిత్ర కలిగిన హైద్రాబాద్ పైన, ఇక్కడి ఆదాయ వనరులపైన కేంద్రప్రభుత్వం పేచీ పెడుతున్నది. ఏకంగా అక్రమంగా, అప్పనంగా ఆక్రమించిన భూములపై సమీక్షలు ఉండవద్దు అనే స్థాయికి వెళ్ళింది. ప్రపంచంలో ఎన్ని పోరాటాలు జరిగినా అందులో ముఖ్యంగా ప్రధాన పాత్ర వహించేది భూమి, అధికారం, ఆ ప్రాంతంలోని సహజవనరుల కోసమే.

మరి ఆ భూమిని కబళిస్తూ ప్రతిదానికి మీకు తెలంగాణ ఇస్తున్నాం కదా అనే పేరుతో తెలంగాణ ప్రజానీకాన్ని మళ్ళీ మళ్ళీ మోసం చెయ్యడమే లక్ష్యంగా సీమాంధ్ర లాబీయింగ్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నాయి. ఒకవైపు తెలంగాణపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటి పది జిల్లాల తెలంగాణ ఇస్తున్నాం అంటూనె హైద్రాబాద్ 10 సం॥ల ఉమ్మడి రాజధాని, పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తూ ప్రకటన చేసింది. మరోవైపు భద్రాచలం, మునుగోడు సరిహద్దులపై పేచీ నడుస్తోంది. ఏ రాష్ట్రానికైనా రాజధానిని ఏర్పాటు హక్కు, ఆ రాష్ట్ర అసెంబ్లీకి ఉంటుంది. కానీ ఈ 29వ రాష్ట్రాలకు ఆ హక్కు లేకుండా చేస్తూ తెలంగాణ గుండెపై ఆధిపత్య పోరుపై నడుపుతుంది. మరోవైపు పోలవరం. పోలవరం అంటేనే మానవ, ప్రకృతి విధ్వంసం. దీనికి జాతీయ హోదా కల్పించడం అంటే భారత రాజ్యాంగ పరిధిలో వచ్చే ప్రజలకు కూడు, గూడు, గుడ్డకు దూరం చేయడం అంటేనే ప్రజలను నిర్వాసితులను చేయడం, ఈ ప్రాజెక్టు వల్ల నిర్వాసితులను చేయడం. ఈ ప్రాజెక్టు వల్ల ఆంధ్ర ప్రదేశ్‌లో 276, ఒరిస్సాలో16, ఛత్తీస్‌గడ్‌లో 14 గ్రామాలు, దాదాపు రెండు లక్షలమంది ఆదివాసీ, ఆదివాసేతరులు, సుమారు 1.20 లక్షల ఎకరాల సాగుభూమి ముంపునకు గురవుతుందని ప్రభుత్వం చెబుతున్నది. కానీ 1990లో వచ్చిన వరదలలో 250 గ్రామాలు వరద ముంపునకు గురై 1,12,000 మంది నిర్వాసితులయ్యారు. ఈ వరదల కారణంగా డ్యాం నిర్మాణం జరగకముందే 369 గ్రామాలు నీటిలో మునిగిపోయాయి. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే గోదావరి నదికి అడ్డంగా డ్యాం నిర్మిస్తే ఎంత పెనుముప్పు ఉంటుందో అంచనా వేయవచ్చు. ప్రాజెక్టు నిర్మాణం జరిగితే 800 గ్రామాలు, 4 లక్షల జనాభా నిర్వాసితులవుతారనేది నిపుణుల అంచనా. ఈ ప్రాజెక్టు వల్ల ఆదిమ తెగల ఉనికే ప్రశ్నార్థకమవుతుంది. 402 చారిత్రక కట్టడాలు, పాపికొండలు, జంతుజాలం నశిస్తుంది. భద్రాచల రామాలయం, 44వేల చ.కి.మీ. రిజర్వు ఫారెస్టు కనుమరుగవుతుంది. కాబట్టి ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించడంతో ఆదివాసుల పరిస్థితి, వారి చట్టాల భద్రత ఏమవుతుంది? ఈ ప్రాజెక్టు ఎందరి ప్రాణాలను తీస్తుంది? తెలంగాణకు ఓ గండంలా మారే ఈ ప్రాజెక్టును గురించి చర్చించాల్సి ఉంది. అదే విధంగా ఖమ్మం జిల్లాలోని భద్రాచలం డివిజన్, మునుగోడు డివిజన్‌లను సీమాంధ్రలో విలీనానికి ఓ కుట్ర జరుగుతున్నది. భద్రాచల రామదాసుగా పేరుగాంచిన కంచర్ల గోపన్న క్రీ.శ. 1680 వరకూ జీవించి ఉన్న కర్నాటక సంగీత వాగ్గేయకారుడు. ఆయన జన్మ స్థలం- పూర్వపు హైద్రాబాద్ రాష్ట్రం దక్కన్ ప్రాంతంలోని వరంగల్ జిల్లాలోని ఖమ్మం మేట్ తాలూకా గ్రామం నేలకొండపల్లి. ఆయనతానీషా సుల్తాన్‌కు రెవెన్యూ వసూలు అధికారి(తహసీల్దారు) గా విధులు నిర్వర్తించేవాడు. దేవాలయ పునర్నిర్మాణం కోసం విరాళాలు సేకరించి ఆలయ నిర్మాణం చేశాడు. దానికి 12 ఏళ్ళు కారాగార శిక్షను అనుభవించాడు.

ఆ తర్వాత తానీషా ఆరు లక్షల నగదు భద్రాచల క్షేత్ర అభివృద్ధికే తిరిగి ఇచ్చాడనేది చరిత్ర. అప్పటి నుంచి దక్కన్ ప్రభువులు ప్రతి ఏటా శ్రీరామ నవమికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు కానుకగా పంపడం ఆనవాయితీగా వస్తున్నది.

భౌగోళికంగా చూసినా 17 సెప్టెంబర్ 1948 వరకూ భద్రాచల క్షేత్రం హైద్రాబాద్ రాజ్యంలోనే ఉండేది.

ఇంక చరిత్రలోకి వెళ్తే 1687లో ఔరంగజేబు గోల్కొండను ఆక్రమించాడు. 1724 వరకూ ఢిల్లీ నుంచే పాలన సాగింది. మొగలాయిల పాలనలోనూ తెలంగాణలో భద్రాచలం అంతర్భాగంగానే ఉంది. అసలు కుట్రను గమనిస్తే భద్రాద్రి రాముడికంటే డివిజన్‌లో విస్తరించిన ఖనిజాలు, గోదావరి నీటిపై ఆశ, ఏజెన్సీలో 181 కి.మీ.లో ప్రవహిస్తున్న గోదావరి నీళ్ళను ఆసాంతం లాగేసుకోవాలనేది వారి కుట్ర. పోలవరం కోసం భద్రాచలాన్ని అడుగుతున్నారని, గిరిజనుల జీవితాల విధ్వంసం చేసేందుకే ఈ పేచీ. ఇలాంటి వివాదాల వెనుక దాగిన కుట్రలను వెలికితీసే పరిష్కారాలను చూపేందుకే ఈ చర్చను టిఆర్‌సి నిర్వహిస్తున్నది.

**ఈ చర్చలో వక్తలు:**

**Er. R. VIDYA SAGAR RAO, Retd. Chief Engineer, Central Water Commission, Sri JULURU GOWRI SHANKAR, Senior Journalist, President, Telangana Rachayitala Vedika (TERAVE), Er. DEVARUPPALA BHEEMAIAH, Retd. Superintending Engineer, Sri JANJERLA RAMESH, Co-ordinator, Telangana Nirvasita Vyathireka Porata Vedika, Sri RAMANALA LAXMAIAH, State General Secretary, Tudum Debba, Sri JAMPALA VISHWA, Advocate (Khammam), State President, Telangana Vidyavantula Vedika(TVV), Sri CHARVAKA, State Vice President, TVV.**

**ఈ చర్చా కార్యక్రమంలో ముందుగా కావుల సరస్వతి దర్శకత్వం వహించిన "వరమా శాపమా"(DAMNED) సం॥2013, 50ని॥ల లఘు చిత్రం సాయంత్రం 5 గం॥లకు ప్రదర్శించబడును.**

వేదకుమార్.యం

**(వేదకుమార్.యం)**

**ఛైర్మన్**

**తెలంగాణ రిసోర్స్ సెంటర్**

**Mobile: 9848044713**

**E-Mail: vedakumarm@yahoo.com**